క్లుప్తంగా

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

మున్సిపల్ చైర్ పర్సన్ రోజారాణి



సమస్యలను తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి

జిన్నారం(పటాన్‌చెరు): మున్సిపల్ పరిధి కాలనీల్లో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి తెలిపారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని అంబేడ్కర్ కాలనీ, మైత్రీ లేక్ వ్యూ కాలనీలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్‌రావుతో కలిసి పర్యటించారు. నీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. వేసవిలో నీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బాల్‌రెడ్డి, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు



పూజలో కౌన్సిలర్ మయూరి తదితరులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మయూరి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్



నూతన కమిటీ సభ్యులతో పార్టీ అధ్యక్షుడు

జిన్నారం(పటాన్‌చెరు): గడపగడపకు కాంగ్రెస్‌ను తీసుకెళ్లేలా చర్యలు చేపడుతున్నామని జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డె కృష్ణ తెలిపారు. జిన్నారం మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో సోమవారం కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సుధాకర్‌తో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డె కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ చేపడుతున్నా, చేపట్టిన పనులను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు గడపగడపకు కాంగ్రెస్ చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేశ్, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మేయర్ విజయలక్ష్మి

రామచంద్రాపురం (పటాన్ చెరు): భారతినగర్ డివిజన్‌కు చెందిన 11మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డికు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కష్టాల్లో ఉండే నిరుపేదలకు వైద్య సేవ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. డివిజన్ పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేస్తామని తెలిపారు.

ముగిసిన బీరప్ప కల్యాణం



సంగప్పను సన్మానిస్తున్న కురుమ సంఘం నాయకులు

నారాయణఖేడ్: రుద్రారం గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన బీరప్పస్వామి కల్యాణం సోమవారంతో ముగిశాయి. చివరిరోజు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన కురుమలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప బీరప్పకు పూజలు నిర్వహించారు. కురుమ సంఘం నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.

ఆటో డ్రైవర్లకు సహకరించండి



ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



బీహెచ్‌ఈఎల్ సివిల్ అధికారికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం లింగంపల్లి చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి కారణంగా ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని వారికి బీహెచ్‌ఈఎల్ యాజమాన్యం సహకరించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం బీహెచ్‌ఈఎల్ టౌన్ షిప్ సివిల్ మేనేజర్ అమ్లాన్‌దత్తకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ టౌన్‌షిప్‌లో ఆటోలు పార్కింగ్ చేసుకునే విధంగా యాజమాన్యం సహకరించాలని కోరారు. బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డుపై ఆటోలను నిలపడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకొచ్చారు. బెల్ కాలనీ ముఖ ద్వారం సమీపంలోని రాక్ గార్డెన్ వద్ద ఆటోలను నిలుపుకునే విధంగా బెల్ యాజమాన్యం సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, బూరగడ్డ నగేష్, శ్రీనివాస్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణాలకు సహకరిస్తాం

జిన్నారం(పటాన్‌చెరు): నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నూతన ఆలయాల నిర్మాణానికి సహకారం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండలం కొత్తపల్లి తండాలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సొంత నిధులతో నిర్మిస్తున్న సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్, భవానీ మాత ఆలయాల నిర్మాణాలకు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాల ఏర్పాటుతో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని, దేవుడి కృపతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీపీ ప్రవీణ, ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.38.88లక్షల మిగులు బడ్జెట్

- ప్రారంభ నిల్వ రూ.97.59 లక్షలు
- ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి పనులు
- ఏకగ్రీవంగా బడ్జెట్ ఆమోదం



బడ్జెట్ సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

సదాశివపేట(సంగారెడ్డి): అభివృద్ధి పనులతోపాటు ప్రజలకు అవసరమయ్యే కనీస మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. మూడేళ్లుగా పట్టణ ప్రగతి నిధులు, ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వం కేటాయిస్తుండడంతో అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయి. మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ ఆధ్వర్యంలో సోమవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి రూ.1072–70లక్షలు. గతేడాది 2022–23 సవరణ అంచనా సాధారణ ఆదాయం 869.84లక్షలు, 2022–23 సవరణ అంచనా సాధారణ ఖర్చు 832–12 లక్షలు, 2023 నాటికి అంచన నిల్వ 37.72లక్షలు, 2023–24లో అంచన సాధారణ ఆదాయం 1072–70 లక్షలు 2023–24 అంచనా సాధారణ వ్యయం 1033.82 లక్షలు 31–03–2024 నాటికి అంచన మిగులు బడ్జెట్ 38.88 లక్షలు. 2023–24లో అంచనా క్యాపిటల్ ఆదాయ వ్యయాల డిపాజిట్లు అప్పులు 35 లక్షలుగా చూపించారు. సదాశివపేట మున్సిపల్ బడ్జెట్ చూసేందుకు గొప్పాగానే ఉంది. అంకెలు ఘనంగ కనిపిస్తున్నాయి. నిధుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఆధారపడినట్లు కనిపిస్తోంది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి మున్సిపల్ బడ్జెట్ కోట్లతో రూపొందించారు. పన్నులు, వనరుల ఆదాయం రూ.444.27 లక్షలు, పన్నేతర వనరులు రూ.35లక్షలు, క్యాపిటల్ ప్రాజెక్టుల నిధులు 4469.98లక్షలు, గ్రాంట్లు, ఆస్తి పన్ను 444.27లక్షలు, అసైన్డ్ ఆదాయాలు 444.27, రెమ్యునరేటివ్ ఎంటర్‌ప్రైజెస్ అద్దె ఆదాయం 55.21లక్షలుగా చూపించారు. ప్రభుత్వాల నుంచి నిధులు రాకుంటే ఉద్యోగుల వేతనాలు చెల్లింపు కూడా కష్టంగానే మారనుంది. కమిషనర్ కృష్ణారెడ్డి రూపొందించిన అంచనా వ్యయాల పద్దును కౌన్సిలర్లు ఆమోదించారు.

15 మంది కౌన్సిలర్లు బైకాట్

బడ్జెట్ సమావేశం ప్రారంభం కాగానే చైర్ పర్సన్‌కు వ్యతిరేక వర్గమైన 15 మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరై సంతకాలు చేసి బైకాట్ చేశారు. చైర్ పర్సన్ పిల్లోడి జయమ్మ లేకుండానే వైస్ చైర్మన్ చింతా గోపాల్ ఆధ్వర్యంలో బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ విషయమై కమిషనర్ కృష్ణారెడ్డిని వివరణ కోరగా మెజార్టీ కౌన్సిలర్లు సంతకాలు చేశారని సమాధానమిచ్చారు. అనంతరం 15 మంది కౌన్సిలర్లు ఈ విషయంపై మాట్లాడుతూ తాము బడ్జెట్ అంశాలను ఆమోదించలేదన్నారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు అపర్ణపాటిల్, చౌదరి ప్రకాశ్, విద్యాసాగర్‌రెడ్డి, ఇంద్రమోహన్‌గౌడ్, పిల్లోడి విశ్వనాథం, పులిమామిడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ భవనానికి మౌలిక వసతులు కల్పిస్తాం

కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్



కార్పొరేటర్‌కు సమస్యలు వివరిస్తున్న కాలనీ వాసులు

పటాన్‌చెరు టౌన్: తిమ్మక్క చెరువు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న మత్స్యశాఖ భవ నానికి మౌలిక వసతులు కలిస్తానని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తిమ్మక్క చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న భవనానికి మౌలికవసతులు కల్పించాలని మత్స్యశాఖ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్‌తో వేడుకున్నారు. దీంతో స్పందించిన ఆమె అధికారులతో కలిసి సందర్శించారు. నూతన భవనానికి వెంటనే డ్రైనేజీ నిర్మించాలని అధికారులకు ఆదేశించారు. చైతన్య నగర్ కాలనీలో పర్యటించిన ఆమెకు తమ కాలనీలో డ్రైనేజీ లైన్ లేదని కాలనీ వాసులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆమె నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులు షురూ



నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యం

హత్నూర (సంగారెడ్డి): భారీ పోలీసు బందోబస్తు మధ్య దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను సోమవారం అధికారులు ప్రారంభించారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.11లక్షల 23వేలను ఎమ్మెల్యే మదన్ రెడ్డి మంజూరు చేయించారు. ప్రహరీ గోడ నిర్మాణ పనులను పంచాయతీరాజ్ డీఈ సురేష్ బాబు, ఏఈ శశిధర్ రెడ్డి, పనులను పర్యవేక్షించారు. జిన్నారం సీఐ వేణు కుమార్, బొల్లారం సీఐ సురేందర్ రెడ్డి, హత్నూర, జిన్నారం, గుమ్మడిదల ఎస్సైలు లక్ష్మారెడ్డి, వినయ్ రావు, విజయ్ కుమార్ పోలీసు బందోబస్తు నిర్వహించాయి. నిర్మాణ పనులను ఎంపీపీ అధ్యక్షులు నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీటీసీ వీరేశం, సర్పంచ్ వెంకటేశం, సతీష్, అజ్మత్ అలీ, మహేష్, శేఖర్, గ్రామస్తులు ఉన్నారు.

నట్టల నివారణ మందులు వేయించాలి



ఝరాసంగం(జహీరాబాద్): బోప్పన్‌పల్లిలో మందులు వేస్తున్న పశువైద్యాధికారి, సిబ్బంది

హత్నూర(సంగారెడ్డి): గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులను వేయించాలని మండల పశు వైద్యాధికారులు సంధ్యారాణి, హేమలతలు అన్నారు. సోమవారం కాసాల, చందాపూర్, సికిందలాపూర్ గ్రామాలలో మేకలకు గొర్రెలకు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారులు మాట్లాడుతూ మూడు గ్రామాలలో 5023 గొర్రెలు, మేకలకు నట్టలనివారణ మందులు వేశామన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): మండలంలో నట్టల నివారణ మందుల పంపిణీ కొనసాగుతుంది. బోప్పన్‌పల్లి గ్రామంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సునీల్‌దత్త్, సిబ్బందితో కలిసి పశువైద్య శిబిరం నిర్వహించారు. గొర్రెలకు, మేకలకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శివకుమార్, శోభారాణి, రైతులు, పాల్గొన్నారు.

రీజియన్ బెస్ట్‌గా జోగిపేట లయన్స్ క్లబ్



అవార్డు అందిస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలకు గాను జోగిపేట క్లబ్‌కు రీజియన్ బెస్ట్ క్లబ్ అవార్డు వరించింది. ఖేడ్ పట్టణంలో ఆదివారం రాత్రి నిర్వహించిన సమావేశంలో వివిధ విభాగాల్లో కలిపి జోగిపేట పట్టణ లయన్స్ క్లబ్‌కు 15అవార్డులు దక్కాయి. ఎల్‌సీఐఎఫ్ నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ గట్టమనేని బాబు రావు, మాజీ లయన్స్‌క్లబ్ గవర్నర్లు డాక్టర్ ఎస్.రవీందర్ గౌడ్, ఓబుల్ రెడ్డి, టీపీపీ చారి, మామిడాల శ్రీనివాస్, గవర్నర్లు లక్ష్మి, నగేష్, సెక్రెటరీ నరసింహా రాజు, రీజియన్ చైర్మన్ దిగంబర్, మాజీ రీజియన్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, డాక్టర్ కే.అనంతరెడ్డి, జోన్ చైర్మన్ ఆకుల రాంబాబు, పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి దేశానికే ఆదర్శం



చెక్కులు పంపిణీ చేస్తున్న డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యం

కొండాపూర్(సంగారెడ్డి): కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం పేర్కొన్నారు. సోమవారం కొండాపూర్‌లోని రైతు వేదిక వద్ద 57 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే పేద కుటుంబాలు ఆర్థికంగా ఎంతో ఇబ్బందులకు గురయ్యే వారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కులమతాలతో సంబంధం లేకుండా ప్రతి ఆడపిల్ల పెళ్లికి సాయం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోజ్‌రెడ్డి, తహసీల్దార్ ఆశాజ్యోతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విఠల్, సర్పంచ్‌లు రుక్మొద్దీన్, షఫీ నాయకులు పాండురంగం, గౌరిరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



ట్యాంకు నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎంపీపీ జెడ్పీటీసీలు

హత్నూర (సంగారెడ్డి): గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ అధ్యక్షుడు వావిలాల నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం సికింద్రాపూర్, దౌలాపూర్, నస్తీపూర్ కాలనీ, దేవుని గుట్ట తండాలో 40వేల లీటర్ల రక్షిత మంచి నీటి ట్యాంకు నిర్మాణ పనులు, సిరిపురం నీటి సంపు, గోవిందరాజు పల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి కృషిచేశారన్నారు. గ్రామాల్లో నీటి సమస్య నివారించేందుకు రక్షిత మంచినీటి ట్యాంకులను నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, యువత మండల అధ్యక్షుడు కిషోర్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, నాయకులు రవి, కృష్ణ గౌడ్, మధు, రాజు, యాదగిరి, నరేందర్, తోట స్వామి పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం



వట్‌పల్లి(అందోల్): స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని మర్వెల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడిగా మిథున, డీఈఓగా ఎస్.మణికంఠ, డిప్యూటీ డీఈఓగా అక్షిత్‌కుమార్, జి.పావని, ఆర్.ప్రశాంత్, ఎం.మనోజ్‌కుమార్, ఎం.అరవింద్, పి.ఖదీర్, ఎ.శివకుమార్, ఎస్.దినేష్‌రాజు, కృపాకర్ ఉపాధ్యాయులుగా పీఈటీగా జె.మధు, సోమేశ్‌లు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గంగాధర్, ఉపాధ్యాయులు ఎన్.శేఖర్, టి.రవీందర్, యధురాణి, తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని దొబ్బకుంట ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన చిన్నారులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, ఉపాధ్యాయులు లక్ష్మణ్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

కేతకిలో సుప్రీం కోర్టు న్యాయవాది పూజలు



పూజలు చేసిన సుప్రీం కోర్టు న్యాయవాది, తదితరులు

ఝరాసంగం(జహీరాబాద్): కేతకి సంగమేశ్వర ఆలయంలో సుప్రీం కోర్టు న్యాయవాది, హర్యానా రాష్ట్ర అడిషనల్ జనరల్ అడ్వకేట్ ఉదయ్ సాగర్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఆలయానికి వచ్చిన ఆయనకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ బార్ అసోసియేషన్ కార్యదర్శి సంతోష్‌కుమార్ సాగర్, నాగు సాగర్, రవి, నాయకులు భాస్కర్, వెంకటేశం, అర్చకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా పాపన్న గారి మాణిక్ రెడ్డిని గెలిపించండి

పటాన్‌చెరు టౌన్: హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా టీఎస్ యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్న గారి మాణిక్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సోమవారం పటాన్ చెరు, రామచంద్రాపురం మండలాలలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలలను సందర్శించి, ఉపాధ్యాయ అధ్యాపకులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...సీపీఎస్, యన్ఇపి–2020లను రద్దు చేయాలని, భాషా పండితులు, పీఈటీలకు అప్ గ్రెడేషన్, కోర్టులో ఉన్న వివిధ అంశాలపై జోక్యం చేసుకొని పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు, రామచంద్రాపురం మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, డానియల్, పటాన్‌చెరు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏసు పాదం, ప్రభాకర్ నాయకులు, శంకర్ బాబు, కిష్టయ్య, అరుణ, వైడూర్యం, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

పటాన్‌చెరు టౌన్: డాక్టర్ ప్రీతి కేసులో బాధ్యులను కఠినంగా శిక్షించాలని టీబీఈఎస్ఎస్ (తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవ సంఘం) రాష్ట్ర అధ్యక్షుడు పీపీ రాథోడ్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్రీతి మృతికి రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని తహసీల్దార్ పరమేశంకు వినతిపత్రం అందజేశారు. ఘటనపై సీఎం కేసీఆర్ స్పందించి దోషులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బన్సీలాల్, గుమ్మడిదల ఎంపీడీఓ చంద్రశేఖర్, జిల్లా నాయకులు శ్రీనివాస్ రాథోడ్, రాష్ట్ర నాయకులు కాశినాథ్ రాథోడ్, తారా సింగ్, సుమిత్ర, సంగీత తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ప్రీతికి సంతాప సూచకంగా ఖేడ్ మండలంలోని గిరిజన ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆమె ఆత్మకు శాంతికలగాలని, కుటుంబీలకు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని వారు కోరారు.

నిందితుడిని శిక్షించాలి

జహీరాబాద్: మెడికో ప్రీతి మృతికి కారకుడైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఏబీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినయ్‌పవార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గిరిజనులకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు.

జహీరాబాద్ టౌన్: ర్యాగింగ్ భూతానికి బలైన మెడికో ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ డివిజన్ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ అమ్మాయిలపై దాడులు, కళాశాలల్లో ర్యాగింగ్ పెరిగిపోయిందన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లేశ్, అతీక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): మెడికల్ కళాశాల విద్యార్థి ప్రీతి మృతికి కారణమైన దుండగులను వెంటనే శిక్షించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రీతి ఆత్మహత్యను నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల లోపం కనిపిస్తుందన్నారు. అగ్రవర్ణాలకు చెందిన అమ్మాయికి అన్యాయం జరిగితే ఎన్‌కౌంటర్ చేసే ప్రభుత్వం గిరిజన అమ్మాయికి జరిగినటువంటి అన్యాయంలో పోలీస్ యంత్రాంగ, ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రేమ్ సింగ్, నగేష్, శ్రావణ్ పాల్గొన్నారు.

వట్‌పల్లి(అందోల్): వట్‌పల్లిలో బంజార భేరి నాయకులు, విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ప్రీతిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారన్నారు. వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. సర్పంచ్ దీప్లా నాయక్, బంజారా భేరి నాయకులు సుభాష్, రమేశ్, శ్రీను, భజరంగ్‌దళ్ నాయకులు అరవింద్, పవన్, శరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి టౌన్: కొవ్వొత్తుల ర్యాలీ

సంక్షిప్త వార్తలు

◆ ఆర్థిక సాయం

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వినాయక్ నగర్‌లో నివాసం ఉంటున్న చంద్రారావు కిడ్నీ సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి వైద్య ఖర్చులకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందించారు.

◆ మత సామరస్యానికి ప్రతీక ఉర్సు

కొండాపూర్(సంగారెడ్డి): మత సామరస్యానికి ప్రతీకగా అలియాబాద్‌లోని ఉర్సు ఉత్సవాలు నిలుస్తాయని బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి రాజేశ్వర్ రావ్ దేశ్‌పాండే తెలిపారు. సోమవారం మండల పరిధిలోని అలియాబాద్‌లో జరుగుతున్న ఉర్సె షరీఫ్ ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో సమాధుల పవిత్ర గ్రంథం పూలను చల్లి ప్రత్యేక నమాజ్ చేయడం ఇక్కడ ప్రతేకృత అన్నారు. గ్రామంలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

◆ చంద్రశేఖర్ ఆజాద్‌కు నివాళి

జహీరాబాద్ టౌన్: స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి పురస్కరించుకుని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, ప్రతాప్, విశ్వనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ అభ్యాస దీపికలు పంపిణీ



కల్హేర్(నారాయణఖేడ్): ఎస్ఎస్‌సి విద్యార్థులకు కల్హేర్ ఎమ్మార్సిలో ఎంఈఓ శంకర్ సోమవారం అభ్యాసన దీపిక పుస్తకాలు పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాలల హెచ్ఎంలకు పుస్తకాలు అందజేశారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు పుస్తకాలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు మన్మథ కిశోర్, రాంమోహన్ రావు, సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ సామాజిక తనిఖీకి ఏర్పాట్లు

రాయికోడ్(అందోల్): జాతీయ ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ చేసేందుకు సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశం తెలిపారు. మండలంలోని 31 గ్రామ పంచాయతీల పరిధిలో 2019 నుంచి 2022 వరకు మండలంలో సుమారు రూ.15.89 కోట్ల నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించి సామాజిక తనిఖీలు చేసేందుకు వీలుగా తమ సిబ్బంది సంబంధిత రికార్డులను ఫైల్ చేస్తున్నారన్నారు.

◆ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల్లో రాజకీయం చేయొద్దు

జోగిపేట(అందోల్): విలేకరులకు ఇటీవలే కెటాయించిన ఇళ్ల స్థలాల విషయంలో రాజకీయాలు చేయొద్దని అందోల్ నియోజకవర్గం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా నేతలు ప్రదీప్ గౌడ్, రాజశేఖర్, సత్యంలు తెలిపారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇళ్ల స్థలాలకు సంబంధించి జోక్యం చేసుకొని ఆర్‌టీఏల పేరుతో అధికారులను వేధిస్తున్నారన్నారు.

◆ ఫుట్‌బాల్‌టోర్నీ విజేత యంగ్‌స్టార్ జట్టు

జహీరాబాద్: పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో నిర్వహించిన నస్‌రోహి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో యంగ్‌స్టార్ జట్టు విజేతగా నిలిచింది. సోమవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ విజేత జట్టుకు కప్పును అందజేశారు. ఈ కార్యక్రమంలో మిథున్‌రాజ్, బాబీ, జోసెఫ్, స్టాలిన్, జియాగౌరి, ముదస్సిర్, ఆసీఫ్ పాల్గొన్నారు.